www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 143 | శుక్రవారం | 21, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి20(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు



ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్ల లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను మిగతా 2లో..

## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- జాబ్ క్యాలెండర్‌తో పాటు.. కారుణ్య నియామకాలు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి20(వార్త వేదిక సూర్య): సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్ర




భారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం మిగతా 2లో..




## నీళ్ల మంత్రి, నల్లగొండలోనే ఉన్నా

# చుక్కనీరు తేకపోవడం సిగ్గుచేటు

- సూర్యాపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్
- తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోవడానికి కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం.
- కెసిఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు.
- ఎస్ఎల్‌బిసి ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు
- ప్రతీ గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి
- గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి

నల్లగొండ టౌన్, మార్చి 20 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ నుంచి విముక్తి కల్పించేందుకు మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఇవాళ సూర్యాపేటలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, అధికారం పోయినా ప్రజల్లో మాత్రం టన్నుల కొద్ది అభిమానం అలాగే ఉందన్నారు. ప్రతీ తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యంగా గులాబీ జెండానే ఉందన్నారు. ఈ సంవత్సరం అంతా బీఆర్ఎస్ పోరాటనామ సంవత్సరమే అన్న కేటీఆర్, అందుకు ఏప్రిల్ 27న తొలి అడుగు పడబోతుందన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

దశాబ్దాల పాటు తెలుగు వాళ్ళను మదరాసీలు అని పిలిచేది. దాన్ని మార్చిన నాయకుడు ఎన్ టి ఆర్ ఒక పార్టీ పెట్టి భారత దేశంలో తెలుగు వాళ్ళు కూడా ఉన్నారని చెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు. ఈ దేశంలో తెలంగాణకు ఒక ప్రత్యేక అస్తిత్వం ఉందనీ, తెలంగాణ అనే పౌరుషాల గడ్డ ఉందని ఎలుగెత్తి చాటిన నాయకుడు కేసీఆర్. భారతదేశ స్వాతంత్ర చరిత్రలో 25 ఏళ్లు విజయవంతంగా కొనసాగుతున్న అతికొద్ది పార్టీల్లో బిఆర్ఎస్ ఒకటి. కెసిఆర్ మోకాలు ఎత్తుకు కూడా సరిపోనీ వాళ్ళు ఆయన గురించి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వాన పాములు నాగుపాముల లెక్క బుసలు కొడుతున్నాయి.తమ స్థాయి మరచి గ్రామ సింహాలు కూడా కేసీఆర్ మీద మాట్లాడుతున్నాయి. 100 సంవత్సరాల మిగతా 2లో..

## చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

మళ్లీ కేసీఆర్‌యే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

- మాజీ మంత్రి కేటీఆర్

చౌటుప్పల్, మార్చి 20(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడంతో ప్రజలు కెసిఆర్ అమలు చేసిన పథకాలను గుర్తు చేసుకుంటూ మళ్ళీ కేసీఆర్ యే రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావు తెలిపారు. సూర్యాపేటలో గురువారం నిర్వహించిన సభ



కు కేటీఆర్ వెళుతుండగా చౌటుప్పల్ పట్టణంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు శాలువాలతో కేటీఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల మిగతా 2లో..

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

- జిహెచ్‌ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్,మార్చి20(వార్త వేదిక సూర్య): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో



హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది.



## కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ

- బిఆర్ఎస్‌ను ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారు
- ఆ పార్టీని తాము గుర్తించడం లేదు
- భవిష్యత్తులో మాకు ప్రధాన పోటీ బీజేపీనే
- ప్రాజెక్టుల పేరుతో అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ దోచుకుంది
- కేటీఆర్ సూర్యాపేటకు వచ్చుడు దండగ
- నోటికి వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోం
- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్
- జగదీష్ రెడ్డికి ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో కూడా తెలవదు
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, మార్చి 20(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈరోజు నల్గొండలోని కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ప్రజల నుంచి వచ్చిన నాయకుడు కాదని తండ్రి చాటు కొడుకని ఎద్దేవ చేశారు. మిగతా 2లో..

## 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

తరవాత వారితో ఒప్పందం రద్దు చేసుకున్నా

దానితో తనకు ఎలాంటి సంబంధం లేదు

నటుడు ప్రకాశ్ రాజ్ వీడియో విడుదల

హైదరాబాద్,మార్చి 20(వార్త వేదిక సూర్య): ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. వాటికి ప్రచారకర్తలుగా ఉన్న సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తున్నారు. ఈ జాబితాలో సీనియర్ నటుడు ప్రకాశ్‌రాజ్



పేరు కూడా ఉంది. ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో ప్రకాశ్‌రాజ్ స్పందించారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం నేను ఒక విలేజ్‌కు షూటింగ్ కోసం వచ్చాను. ఆన్‌లైన్ గేమింగ్ యాప్ కేసుల గురించి, నేను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతోందని ఇప్పుడే నాకు తెలిసింది. అందరినీ ప్రశ్నించే నేను సమాధానం చెప్పాలి కదా! 'అలాంటి ప్రకటన ఎలా చేస్తార'ని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. చేసిన మాట నిజం. మిగతా 2లో..

## మహిళలు చదువుకుని, దేశాభివృద్ధికి కృషి చేయాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

చౌటుప్పల్, మార్చి 20 (వార్త వేదిక సూర్య): మహిళ చదువుకుంటే కుటుంబంతోపాటు, సమాజం, తద్వారా దేశమే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

నల్గొండ గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచ



లుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని, అంతేకాక బయోటెక్నాలజీ ల్యాబ్ ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఇందిరమ్మ ఇండ్ల నమూనాలతో లబ్ధిదారులకు అవగాహన

**- ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**- హాజరైన ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 20(వార్త వేదిక):** ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మండలంలో మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు పైలెట్ విలేజ్ గా 47 మంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు పేర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నమూనా చూపించారు. రెండు నెలలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. మినిమం 400 స్క్వేర్ ఫీట్స్, ఉండాలన్నారు. బేస్మెంట్ లెవల్ కి లక్ష రూపాయలు, పైకప్పుకు లక్ష రూపాయలు, స్లాబ్ కొరకు రెండు



లక్షలు, ఇల్లు మొత్తం తయారైన తర్వాత లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ డబ్బులు వారి వారి యొక్క ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, హౌసింగ్ అధికారి శ్రీరాములు, తహశీల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీళ్ల మంత్రి, నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేకపోవడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఒకవైపు, దేశాన్ని నడుపుతున్న భారతీయ జనతా పార్టీ ఒకవైపు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్య మంత్రిగా ఉంటూ ఢిల్లీలో చక్రం తిప్పుతున్న చంద్రబాబు నాయుడు ఇంకోవైపు ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేసీఆర్ పార్టీ పెట్టి నడపడం ఆషామాషీ విషయం కాదు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టిన తెలంగాణ ప్రజా సమితిని చూసిన ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతుందన్న నమ్మకం చచ్చిపోయింది,కానీ 2001లో ఒక్కడిగా బయలుదేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్. ఇదే చరిత్ర,కెసిఆర్ లేకపోతే గులాబీ జెండా లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదు,ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల పోరాటాలకు కేసీఆర్ నాయకత్వం తోడై విజయం సాధించాం,25 ఏళ్ల పార్టీ చరిత్రలో మొదటి 14 ఏళ్ల ఉద్యమ పార్టీగా విశ్వరూపాన్ని చూపించాం,ప్రజాస్వామ్య బద్ధంగా తమ డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని దేశ ప్రజలకు నిరూపించిన పార్టీ బిఆర్ఎస్,అధికారంలోకి వస్తే పేదల కోసం ఎలా పనిచేయవచ్చో పదేండ్ల పాట్లు చూపిస్తూ దేశంలోనే తెలంగాణను నెంబర్వన్ చేసిన నాయకత్వం కేసీఆర్ ది,ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన ఎలుగెత్తి పోరాడుతున్న ఒకే ఒక్క పార్టీ బీఆర్ఎస్,

ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండా, మాకు ఉద్యమం కొత్త కాదు అధికారం కొత్త కాదు ప్రతిపక్ష పాత్ర కొత్త కాదు,తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం మాకోసం కాదు ప్రజల కోసం,చరిత్రలో ఒక అనివార్యమైన సందర్భంలో బీఆర్ఎస్ పుట్టింది,తెలంగాణ బాగు కోసం మాత్రమే మళ్ళీ అధికారం కోరుకుంటున్నాం. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ పీడ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడేందుకే మళ్లీ బి ఆర్ ఎస్ అధికారంలోకి రావాలి. ఫీనిక్స్ పక్షిలాగా బిఆర్ఎస్ క్యాడర్ కదం తొక్కుతున్నారు.ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడ కుండా పోరాడుతున్న గులాబీ సైన్యానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న ముఖ్యమంత్రిది ఒక వికృతమైన మనస్తత్వం,చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి పర్సనాలిటీ పెంచుకోవడం మీద కంటే పర్సంటేజీలు పెంచుకోవడం మీదనే ఎక్కువ ఇంట్రెస్ట్ ఉంది,ఢిల్లీకి మూటలు పంపి పదవిని కాపాడుకునే ధ్యాస తప్ప రేవంత్ కు ఏం లేదు,అసూయ, ద్వేషం, ఆశ ఈ మూడు అంశాలే బిఆర్ఎస్ ఓటమికి కారణం,యూట్యూబ్ ను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి అయిన సన్నాసి రేవంత్ రెడ్డి ఇవాళ అదే యూట్యూబ్ జర్నలిస్టులను బట్టలూడదీసి కొడతా అంటున్నాడు. 100కు 100% రుణమాఫీ చేశామని నిరూపిస్తే మా పదవులను వదిలిపెడతామని చెప్తే ఇప్పటిదాకా ఆ సవాల్ ని కాంగ్రెస్ నాయకులు ఎవరు స్వీకరించలేదు, రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి.కెసిఆర్ గారు కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు,నీళ్ల మంత్రి, నల్లగొండలోని ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు,ఎస్ఎల్బిసి ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు,అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది,చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది ,అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది,కెసిఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు,

కెసిఆర్ కట్టిన కాలేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కెసిఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం,రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది,కృష్ణానదిలో 36% నీళ్లను కేసీఆర్ గారి ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24% నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు.భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు. కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బిజెపిల ఉమ్మడి లక్ష్యం,

కెసిఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం,రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు,ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి,కాంగ్రెస్ బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27. మరొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి.జగదీశ్వర్ రెడ్డి చెప్పిన ఏతుల వెంకటయ్య కథ విని కాంగ్రెస్ ప్రభుత్వానికి బర్దాష్ కాలేదు. అందుకే ఆయనను సస్పెండ్ చేశారు. స్పీకర్ పదవికి కుల, మత పట్టింపులు ఉండవు. స్పీకర్ పదవి అంటే బిఆర్ఎస్ కు ఎంతో గౌరవం. ప్రసాద్ కుమార్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో మా పాత్ర కూడా ఉంది,శాసనసభ మన అందరిదీ అన్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తే, గాంధీభవన్ లెక్క సభను నడుపుతున్నారని అన్న అక్బరుద్దీన్ ఓవైసీ మీద చర్యలు తీసుకోలేదు. మజ్లిస్ మీద చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా ? పంచ పాండవుల మాదిరి ఆ కౌరవసభలో 100 మందిని ఎదుర్కొంటు న్నది కేసీఆర్ గులాబీ దండు మాత్రమే,ప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి, గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి,వరంగల్ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుంది,కొత్త కమిటీలను పటిష్టంగా నిర్మించుకుందాం. గ్రామస్థాయి వార్డు స్థాయి, బూత్ స్థాయి ,రాష్ట్ర కమిటీ దాకా అద్భుతంగా కమిటీలను ఏర్పాటు చేసుకుందాం, కష్టకాలంలో పార్టీనే నమ్ముకొని ఉన్న వారికే పెద్దపీట వేస్తాం. వారికే అవకాశాలు ఇస్తాం. చిన్న పెద్ద అనే తేడా పార్టీలో లేదు,పార్టీ ఆఫీసులను చైతన్య కేంద్రంగా మార్చుకొని కార్యకర్తలకు అద్భుతంగా శిక్షణ ఇస్తాం,చివరి సంవత్సరంలో ఏదో ఒక పథకం ఇచ్చినట్టు చేస్తే ప్రజలు తమనే మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా గులాబీ కార్యకర్తలే చెప్పాలి,బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే కెసిఆర్ లాగా ప్రతీ కార్యకర్త కథానాయకుడు లాగా విజృంభించాలి.ఏప్రిల్ 27 నాడు దానికి తొలి అడుగు పడాలి. ఈ సంవత్సరం అంతా టిఆర్ఎస్ పోరాటనామ సంవత్సరం అన్నారు.

# కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నా డని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజకీయాలలో అంచలంచెలుగా ఎదిగి సీఎం స్థాయికి వచ్చాడని అన్నారు. కెసిఆర్ దొంగ దీక్షలు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత దళితుడిని సీఎం చేస్తానని , తానే సీఎం అయ్యాడని అన్నారు.

ఇక్కడి ప్రజల త్యాగాలు చూసి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిందని, 11 స్థానాలలో డిపాజిట్ కోల్పోయిందని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నేతలకు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ లను విమర్శించే అర్హత లేదని అన్నారు.

గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుందని ధ్వజమెత్తారు.

డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఫోన్ టాపరింగ్లో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ లను దేశానికి రప్పిస్తున్నారని అన్నారు. వారు వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎక్కడికక్కడ పరారు అవుతారని, కెసిఆర్, కేటీఆర్తో పాటు బీఆర్ఎస్ నేతలు జైలుకెల్లాక తప్పదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగదీష్ రెడ్డి వేల కోట్లకు పడగలేత్తాడని విమర్శించారు.

కేటీఆర్ సూర్యాపేటకు వచ్చుడు దండగని ఎద్దేవ చేశారు.

బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడో ప్రజల విశ్వాసం కోల్పోయిందని, కెసిఆర్ కేటీఆర్ ల మాటలు ఎవరు నమ్మడం లేదన్నారు.

గత ఎన్నికల్లో జగదీష్ రెడ్డి దోచుకున్న సొమ్ముతో కొద్దిపాటి తేడాతో గెలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. దీంతో ఏఐసిసి అధ్యక్ష పదవి మల్లికార్జున్ ఖర్గే కు, పిసిసి అధ్యక్ష పదవి బీసీ అయిన మహేష్ కుమార్ గౌడ్, స్పీకర్ పదవి గడ్డం ప్రసాద్ కు, డిప్యూటీ సీఎంగా బట్టి విక్రమార్కకు వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో కెసిఆర్, కేటీఆర్లకు తప్ప ఎవరికీ పదవులు రావన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రాజెక్టులన్నిటికీ నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు.

# మహిళలు చదువుకుని, దేశాభివృద్ధికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సెల్ ఫోన్ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏ టి సి ని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించేం దుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థినీ లు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మాట్లాడగా,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

అనంతరం మంత్రి ఎస్ఎల్బిసి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలపక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు .వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డితో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు. సీఎస్డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

(మొదటి పేజీ తరువాయి)

అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నా. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే, 'ఆ యాడ్ తెలియక చేశాను. ఏడాది కోసం అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి, వెంటనే దాన్ని ఆపమని మీకు చెప్పలేకపోయా. ఇక ఆ యాడ్ను ప్రసారం చేయొద్దు. నేనూ నటించను' అని చెప్పాను. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్లకు ప్రచారకర్తగా పనిచేయలేదని తెలిపారు.

2021లో లో ఆ కంపెనీ ఇంకో కంపెనీకి అమ్మేస్తే, ఏదో సోషల్మీడియా వేదికలో నా ప్రకటన వాడారు. అందుకు వాళ్లకు లీగల్ నోటీ-సులు పంపాను. ఆ ప్రకటన తొలగించాలని వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించాను. వెంటనే వాళ్లు ఆపేశారు. ఇప్పుడు మళ్లీ అది లీకైంది. అందువల్లే ఈ సమాధానం చెబుతున్నా. ఇప్పటివరకూ పోలీస్శాఖ నుంచి నాకు ఎలాంటి సందేశం రాలేదు. వస్తే, వాళ్లకు వివరణ ఇస్తా. 9ఏళ్ల కిందట అదీ, ఏడాది కాంట్రాక్ట్ కోసం పనిచేసిన మాట వాస్తవం. మళ్లీ ఆ యాడ్ చేయలేదన్నది నిజం.

ఈ సందర్భంగా మీ అందరికీ ఒక విషయం చెప్పాలనుకుంటు-న్నా. గేమింగ్ యాప్స్ ఒక వ్యసనం. యువత దీనికి దూరంగా ఉండండి. మీ జీవితం కోల్పోకండని ప్రకాశ్రాజ్ తెలిపారు.



# బౌద్ధనగర్‌లో నాలా నుంచి చెత్త తొలగింపు

**సికింద్రాబాద్, మార్చి 20(వార్త వేదిక సూర్య):**
బౌద్ధనగర్ పరిధిలోని ఎఆర్ కె నగర్ నాలాలో చెత్త పెరిగి వాటర్ రివర్స్ అయ్యి పలు కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడి జెసిబితో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవి, ఈఈ కవిత, ఇంజనీరింగ్ శానిటేషన్ తదితరులు పాల్గొన్నారు

# భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి

**ఎంపిపిఎస్ ఆర్ కె పురం ఎస్జీటీ సయ్యద్ రూహీ**



**సికింద్రాబాద్,మార్చి 20 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ10 వ తరగతి విద్యార్థి విద్యార్థులకు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా వార్షిక పరీక్షలు రాయాలని ఎంపిపిఎస్ ఆర్ కె పురం ఎస్జీటీ సయ్యద్ రూహీ ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ సందర్భంగా గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ....పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాల ముందుగా చేరుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎండలు ఉన్నందున తరచు నీళ్లు తాగుతూ సకాలంలో భోజనాలు చేసి అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

# చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, రైతుబంధు





మండలం మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతుబంధు మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గుండెబోయిన అయోధ్య యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి, మెట్టు మహేశ్వర్ రెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ్, సుర్వి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎండీ హతర్ పాషా, నలపరాజు రమేష్, చెక్క రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)

కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ..

### మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య..

**పెద్ద శంకరంపేట్ వార్త వేదిక సూర్య మార్చి 20**
పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, ఎంఐఎం పార్టీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని వారి బలిదానాలు వృధా కాలేదా అని గుర్తు చేశారు.. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యపడింది అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయని మధుసూదన్.. నారా గౌడ్, సంగమేశ్ సేటు, గంగారెడ్డి.. ఎమ్మార్పీఎస్ నాయకులు సంగయ్య.. బొంత బాగయ్య ..శంకరయ్య.. బేతయ్య.. సాయిలు.. నాందేడ్ శివకుమార్.. వివేక్.. ఆశయ్య.. లక్ష్మయ్య.. నరేష్.. సాయిలు, భూమయ్య.. గంగారం.. యాదయ్య ..అనిల్.. అశోక్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు..

## పెద్ద వంగర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**పెద్దవంగర, మార్చి 20,(వార్తా వేదిక సూర్య):**(ప్రధానోపాధ్యాయులు బుదారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పెద్దవంగర ఎంపీడీవో వేణు మాధవ్ మరియు హాస్టల్ వార్డెన్ భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది.
ఎంపీడీవో మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థులకు కీలకమైనది అని కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు



తేవాలని భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండాలని చెప్పడం జరిగింది.
ఈ సమావేశంలో పదవ తరగతి విద్యార్థులు ఐదు సంవత్సరాలు ఈ పాఠశాలతో ఉన్న అనుబంధం, స్నేహం ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.
ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోరిక మేరకు భవిష్యత్తులోమంచి స్థాయిలో ఉంటామని విద్యార్థులందరూ ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి గారు, 10వ తరగతి ఉపాధ్యాయులు అంజయ్య తఖీ పాషా మరియు తొమ్మిదవ తరగతి ఉపాధ్యాయులు రమేష్ ,హైమ మరియు ఉపాధ్యాయ బృందం రాజలింగం, సదయ్య, గౌరీ శంకర్, ముఖేష్, శ్రీధర్ సారయ్య, సత్యం, కర్ణాకర్, ప్రభాకర్ ,సువర్ణ, కరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండల అధ్యక్షుడు సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్, మార్చి 20,(వార్తా వేదిక సూర్య):**
తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందడంతో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.. ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



అనంతరం చుంచు సంతోష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ..సుంచు రాములు ఒక మంచిమనిషిగా, కుటుంబానికి భరోసాగా నిలిచారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు" అని అన్నారు. ఈ బాధను భరించే శక్తిని భగవంతుడు కుటుంబానికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబానికి అండగా ఉంటాను" అని పేర్కొన్నారు. ప్రమాదకాలంలో, కష్ట సమయాల్లో ప్రజలకు అండగా ఉండటమే నిజమైన ప్రజా సేవ" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మండల నేతలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శ అనంతరం ఎమ్మెల్యే గ్రామస్థులతో కూడా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కాంగ్రెస్ హయంలోనే

### - కార్పొరేటర్ వనం సంగీత యాదవ్

**సికింద్రాబాద్ మార్చి 20(వార్త వేదిక సూర్య)**
కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ, 42 శాతం తో బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టబద్ధత కల్పించడం ఇందుకు ని దర్శనమనీ సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం,ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా గురువారం సోమాజిగూడ డివిజన్ పరిధిలోని అమీర్పట ప్రధాన కూడలి వద్ద,రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ...
ఈ ప్రభుత్వం ప్రజల మద్దతు పొం దిన ప్రభుత్వమని,అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వమని అన్నారు. మహిళలకు ఎన్నో అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టారని, నీరుపేదలైన అన్ని వర్గాలకు సంబంధించిన వారికి ఉపాధి కల్పించే దిశగా రాజీవ్ యువ వికాసాం పథకం ప్రవేశ పెట్టారని, ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకొని



అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని తెలిపారు.
రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.3101.21 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు.గతంలో జిహెచ్ఎంసి ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడం కష్టంగా ఉండేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడ్జెట్లో 10 వేల కోట్లు కేటాయించడం జరిగిందని,ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హామీ అమలు చేస్తుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కొలపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

### మృతులు విజయనగరం జిల్లా వాసులుగా గుర్తింపు...

**పెద్ద శంకరంపేట్, మార్చి 20,(వార్తా వేదిక సూర్య):**
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట వద్ద కొలపల్లి సమీపంలో జాతీయ రహదారి 161 పై గురువారం తెల్లవారుజామునా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృత్యువాత పడగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం జిల్లా చీపురపల్లి గ్రామానికి చెందిన అప్పల సూరప్పమ్మ (60), నారాయణమ్మ (52) మృతి చెందారు. లక్ష్మీ, దేవీ ప్రియ, పవన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం జిల్లాకు చెందిన 40 మంది దైవ దర్శనాల కోసం గత పది రోజుల క్రితం బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో షిర్డీ, తుల్జాపూర్ క్షేత్రాలను దర్శించుకుని శ్రీశైలం క్షేత్రానికి వెళ్లేందుకు బుధవారం రాత్రి బయలుదేరారు. గురువారం తెల్లవారుజామునా పెద్దశంకరం పేట వద్ద కొలపల్లి శివారుకు చేరుకుని జాతీయ రహదారి పక్కన టూరిస్టు బస్సును కాలకృత్యాల కోసం నిలిపివేశారు. బస్సులో నుంచి కొందరు కిందకు దిగగా, వారిపైకి డీసీఎం వ్యాను



దూసుకొచ్చింది. ఈ ఘటనలో అప్పల నారాయణమ్మ (50) అక్కడికక్కడే మృతి చెందగా, క్షతగాత్రులైన సూరప్పమ్మ, లక్ష్మీ, దేవీప్రియ, పవన్‌లకు తీవ్రగాయాలు కావడంతో వీరిని జోగిపేట ప్రభుత్వా సుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో సూరప్పమ్మ(60) మృతి చెందగా, గాయాలైన వారిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు బస్సులోని ప్రయాణికుడు రాంబాబు ఫిర్యాదు



మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దశంకరం పేట ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతదేహాలకు జోగిపేట ప్రభుత్వా సుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

# సురంగల్ బంగారు మైసమ్మ గుడి ఆధునీకరణ

### అమ్మవారికి మొక్కులు మొక్కందే పనులు ప్రారంభించని రైతులు

### బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం అంజిరెడ్డి

**మొయినాబాద్ మార్చ్, 20 (వార్తా వేదిక సూర్య):**
అమ్మవారికి మొక్కులు మొక్కందే పనులు ప్రారంభించని రైతులు గురువారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ లో పురాతన బంగారు మైసమ్మ గుడి వ్యవసాయ రైతులు కొంగు బంగారంగా కొలిచే బంగారు మైసమ్మ గుడి నిర్మాణ పనులు చేపట్టారు ఈ సందర్భంగా సురంగల్ బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం అంజి రెడ్డి, మీడియాతో యలాల విజయభాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన



అలవర్చుకోవాలని అన్నారు భక్తి మార్గంలో నడవాలని వారు సూచించారు, అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ గ్రామస్తులపై రైతులపై ఉండాలని కోరుకున్నారు గత దశాబ్దాల కాలం నుండి రైతులు ఏ పంట వేసిన మొదటిగా అమ్మవారికి మొక్కి ఆశీర్వాదంతో పంట పొలాలు సాగు చేసుకుంటూ వస్తున్నమని నాటులు మొదలైనప్పటి నుంచి కోతల వరకు కూడా అమ్మవారిని దర్శించుకుంటూ పొలం పనులకు వెళ్తామని రైతులు వారు అన్నారు అమ్మవారికి నూతన గుడి ఏర్పాటు చేయడం ఎంతో సంతోష దాయకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో కందికొండ మల్లేష్ గౌడ్, బేగరి రాజు,ఎలాగని శ్రీనివాస్ గౌడ్,ఎలాగని అశోక్ గౌడ్, దుర్గం నాగేశ్వర్ యాదవ్,ముద్దాపురం దేవేందర్ గౌడ్, ఎలాగని శ్రీకాంత్ గౌడ్, ఎలాగని బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్రంలోనే చారిత్రాత్మకం

### సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణారెడ్డి

**మొయినాబాద్ మార్చ్ 20( వార్తా వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి పునాది ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బొక్క బాలకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచడం ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం



తెలంగాణ రాష్ట్రంలో చరిత్రాత్మకమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తూ ప్రజల్లో దూసుకెళ్తుంటే ఓర్వలేక ఆయా పార్టీలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాలుగా ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. రాజ్యాంగ ధర్మాసనం చెంతకు ఈ కేసు వచ్చినప్పుడు మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో పాటు ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపించి న్యాయపరమైన సమస్యలు తొలగించేందుకు సమస్యల చిక్కులను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అనంతరం ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ను నియమిస్తు ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు విద్యా సంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలపడం చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని సూచించారు.
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం ద్వారా లక్ష నుంచి మూడు లక్షల వరకు నిరుద్యోగులకు రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువకులు రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు

### - రాచకొండ పోలీస్ కమిషనర్

**ఎల్ బి నగర్, మార్చ్ 20(వార్త వేదిక సూర్య):**
రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. యం.డి. షాకీర్ హుసేన్ సూచనల మేరకు రాచకొండ ఏ.హెచ్.టి.యు. ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స నాగోల్ 380 మంది విద్యార్థులకు అవగాహనా సదస్సును గురువారం ఏర్పాటు చేసి రాచకొండ ఏ.హెచ్.టి.యు యస్ .ఐ. జి వెంకట శ్రీను, కె.రాములు నాయక్, మహిళ ఏ.యస్.ఐ. శ్రీమతి అనురాధ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. యస్.ఐ. జి.వెంకట శ్రీను బాల,బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్భంధ కార్మికులు, బాలికలు మరియు మహిళల




పై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, ,యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ మరియు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టిజింగ్ మరియు కొత్త చట్టాలు బి ఎన్ ఎస్, బి ఎన్ ఎస్ ఎస్ ,బి ఎస్ ఏ, లపైన అవగాహన కల్పించారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో, బస్సులలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100ను సంప్రదించాలని మహిళలు పలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితి లోను ఎవరికీ కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930 ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 %ఒ% రోడ్ సేఫ్టీ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి కూడా వివరించారు.

# మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

**సికింద్రాబాద్ మార్చి 20(వార్త వేదిక సూర్య):**
సీతఫలమండి డివిజన్ బిఆర్ఎస్ మహిళ నాయకురాలులా ఆధ్వర్యంలో నామాలగుండులోని బిఎన్ఆర్ గార్డెన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కొరకు ప్రభుత్వాలను ప్రశ్నించాలని అన్నారుమహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని ఆమె పేర్కొన్నారు.
ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది అని తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు అని అన్నారు. స్త్రీలోని గొప్పదనం





ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది అని మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటూ తున్నాయని ఆమె అన్నారు అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు కార్పొరేటర్లు సన్మానించారు.
ఈ కార్యక్రమంలో చిలకలగూడ ట్రైనీ ఎస్సై కవిత, ఏ ఎస్సై సబిత,వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య,కుట్టి వెల్లోడి మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రముఖ గాయకురాలు కౌసల్య, బౌద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్,మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత, బి అర్ ఎస్ మహిళ నాయకురాలులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- ఎస్సై యుగంధర్**

**వలిగొండ మార్చి 20 (వార్తా వేదిక సూర్య):** యువత బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి గోడపత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ యువత బెట్టింగ్‌లకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, క్రికెట్ ఐపీఎల్ ఆటలు నడుస్తున్న సందర్భంగా యువత బెట్టింగ్ లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారని అన్నారు. యువత తమ విలువైన జీవితానికి, మహనీయుల ఆలోచన విధానాన్ని ఆదర్శం తీసుకొని, సమాజ సేవా దృక్పథం వైపు నడుచుకోవాలని యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,సిపిఐ మండల




కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, అయిలపాక స్వామి, గుంటోజు నరసింహ, బొడిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వలిగొండ మార్చి 20 (వార్తా వేదిక సూర్య):** పేదప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల పేదింటి ఆడపడుచులకు మంజూరు ఐన 73 కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసి ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు ఈ చెక్కులతో ఎంతో ఉపయోగం జరుగుతుందని, పేద ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృత నిచ్చయంతో ఉందని, గ్రామాలలో పేదప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. రైతులకు బునాదిగాని కాల్వ సామర్థ్యం పెంచడానికి నిధులు కెటాయించడం సంతోషం అని అన్నారు. నియోజకవర్గంలో అన్ని



గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనంతరం మండల పరిధిలోని మాందాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, సోలిపురం సాగర్ రెడ్డి, గరిసె రవి, పలుసం సతీష్ గౌడ్, బత్తిని సహదేవ, చిలుగురి సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**- ఎమ్మెల్యే సామేల్, కలెక్టర్ హనుమంతరావు**

**మోత్కూరు, మార్చి 20( వార్త వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేసి, తెలంగాణ అభివృద్ధికి బాటలు వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం నాడు మండలంలోని పాటిమట్ల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 కేటాయించిందని.. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటిగా పాటిమట్ల గ్రామంలోనే ఇందిరమ్మ ఇళ్లలను ప్రారంభిస్తున్నానని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు అంటే పేదింటి సొంత ఇల్లు కలనేరవేర్చడమే



ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదింటిని గృహ నిర్మాణమే కాదు వారి భవిష్యత్తుకు భరోసా అన్నారు తెలంగాణ అభివృద్ధిని కొత్త దిశలో తీసుకెళ్లేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు మొట్టమొదటిగా తమ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్. నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ ,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండ విజయ్ రెడ్డి , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగులకు రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలాభిషేకం

**మోత్కూరు, మార్చి 20(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా బీసీ కుల గణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణ ను (ఏ .బి .సి గ్రూప్) చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడాన్ని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం డి.సి.సి. ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మోత్కూరులో స్థానిక మహాత్మ జ్యోతి రావు పూలే చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు అంబేద్కర్ , మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ మహమ్మద్ సమీరుద్దీన్, కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారు పోతుల వెంకన్న గౌడ్, ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్



యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిసెట్టి అవిలిమల్లు, మున్సిపల్ కో.ఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నర్సింహ్మా గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి,జినుకల కనకయ్య, పురుగుల నర్సింహ్మ అవిశెట్టి కిరణ్, పానుగళ్ళ రవి, వంగరి రాములు, ఎర్రసానుపల్లి సందీప్, మెంటనగేష్, జంగ నాగయ్య గనగాని అనిల్ కొనతం నరేందర్ రెడ్డి జిట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీసీ, ఎస్సీ నాయకులు

**ఆత్మకూరు ఎం:మార్చి 21 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేఖం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్ నాయకులు.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బీసీల రిజర్వేషన్‌లు 42 శాతం పెంపు మరియు ఎస్సీ ల వర్గీకరణ సంబంధించి బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వానికి బీసీ లు మరియు ఎస్సీ ల సంక్షేమం పట్ల ఉన్న చిత్త శుద్ధి నిరూపించుకున్నారని అందువలన వారికి, సంబంధిత మంత్రులు మరియు స్థానిక ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య కు కృతజ్ఞతగా వారి చిత్ర పటా లకు పాలాభిషేఖం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్య దర్శి కందడి అనంతరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,తాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం ,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టెకోలా హన్మంతు గౌడ్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దొంతరాబోయిన నవ్య భాస్కర్, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలాగందుల మహేష్,బీసీ సెల్ ఆ ధ్యక్షులు ఎలాగందుల శ్రీను, ఎస్ సీ సెల్ అధ్యక్షులు




కూరెళ్ల అనిల్ పంజాల నర్సయ్య గౌడ్ గుండేగాని ఐలయ్య, పైళ్ల దామోదర్ రెడ్డి ఎలా గందుల సైదులు ,నోముల యాదగిరి, ఎలిమినేటి మురళి చిత్తర్ల అనిల్, బూడిది శేఖర్,గుండేగాని కిరణ్, గట్టు శేఖర్,పరకాల అంజయ్య, రంగస్వామి, నరేష్, రాచమల్ల కృష్ణ, రంగ పరుశరాం, గడ్డం హరీష్, కానుకుంట్ల మహేష్, మహేష్,విద్యాసాగర్, వేముల గణేష్, బద్దుల వెంకన్న, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల పెంపుపై హర్షం

**వలిగొండ మార్చి 20 (వార్తా వేదిక సూర్య):** బీసీ బిల్లు పెంపుకు కృషిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు సహకరించిన పార్టీలకు బీసీ సంఘం మండలాధ్యక్షుడు సాయిని యాదగిరి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మండల కేంద్రంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పబ్బు ఉపేందర్ బోస్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దానయ్య, బత్తిని లింగయ్య, రాచమల్ల తిరుపతయ్య, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ, ఎమ్మె లింగస్వామి, బత్తిని రవి, మల్లేశం, చిత్తాపురం నరసింహ, బత్తిని నాగేష్, బుడిగే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.







# వాజపేయ్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**వలిగొండ మార్చి 20 (వార్తా వేదిక సూర్య):** స్వర్గీయ మాజీ ప్రధాని ఆటలబీహారీ వాజపేయ్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుకు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 23 నుండి నిర్వహించనున్న వాజపేయ్ శత జయంతి ఉత్సవాలను ఘన%శ్రీ%గా నిర్వహించాలని, ఒకే దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, తద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించ వచ్చని, పేద ప్రజలకు అందించే సంక్షేమ పలాలు సక్రమంగా అందించవచ్చని అన్నారు. ప్రతి కార్యకర్త గ్రామాలలోని ప్రజలకు తెలియ పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, మంద నర్సింహా, లోడే లింగస్వామి, మత్స్యగిరి, కందుల తానీషా, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సంతోష్, వెంకటేశం, నాగరాజు, రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి అగ్నిగుండాల మహోత్సవం

**మోత్కూరు, మార్చి 20( వార్త వేదిక సూర్య):** రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ భాగంగా బుధవారం రాత్రి 11:00 గంటలకు శేష వాహనంపై ఆలయం నుండి బయలుదేరి అన్ని పుర వీధుల గుండా మీదుగా ఊరేగింపుగా తిరిగి గురువారం తెల్లవారుజామున 6:25 ని..ఆలయం ముందు జన సమూహం మధ్య అగ్నిగుండాల మీదుగా ఆలయంలోకి ప్రవేశించింది. అగ్నిగుండాల తొక్కింపు ప్రజలకు ఒకింత



ఉత్కంఠ గురిచేసింది. ఈ పవిత్ర ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావాన్ని ప్రదర్శించారు. ఈ మహోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ భక్తులకు ఏలాంటి అసౌకర్యంగా కలగకుండా లయ పరిసరాలలో తాగునీరు ప్రసాదాల పంపిణీ చేపట్టారు. పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛ సంఘటన కాకుండా భద్రత చర్యలను తీసుకున్నారు.

# భా.జ.పా మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్‌ను పరామర్శ

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):** ఇటీవల అనారోగ్యంతో బా.జ.పా.మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మాతృమూర్తి యాదమ్మ మరణించారు. ఆమె మృతి పట్ల బా.జ.పా. మండల నాయకులు సంతాపం వ్యక్తం చేసి మధుసూదన్‌ను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో బా .జ.పా.రాష్ట్ర నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము , నియోజకవర్గ సీనియర్ నాయకులు సజ్జనం మనోహర్ మోత్కూరు పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల నాయకులు అన్నెపు సత్యనారాయణ, బీసు మధు చేకూరి మల్లేష్, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.








## పేదలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మోత్కూరు, మార్చి, (10 వార్త వేదిక సూర్య):** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదల గురించి ఏనాడు పట్టించుకోలేదని నేడు ప్రజా ప్రభుత్వ పాలన ప్రజలకు మేలు చేసే విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టామని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం నాడు



మండలం పైలెట్ ప్రాజెక్టు భాగంగా మానాయికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ ప్రతి ఒక్కరికి ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజీ, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ , మాజీ ఎంపిటిసి బొమ్మగాని అంజమ్మ, కాంగ్రెస్ పార్టీ , పాశం సత్యనారాయణ బాలెంల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలందరికీ పదవులొస్తాయి

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో 10 ఏళ్ల అధికారం లేక పోయినా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన కార్యకర్తలందరికీ పదవులు లభిస్తాయని డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు



వంగాల సత్యనారాయణ అన్నారు. గురువారంనాడు మండల కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.మండల కమిటి ఉపాధ్యక్షులు బండ విజయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుశిపాక రమేష్ సహాయ కార్యదర్శులు బత్తిని శంకర్, కప్పే వెంకన్న కోశాధికారి తీగల నర్సింహ్మా రెడ్డి ,సహాయ కోశాధికారి కోసన ఉప్పలయ్య కార్యవర్గ సభ్యులుగా చందాల ఎల్లయ్య, వల్లందాసు వెంకన్న, మెరుపు నర్సిరెడ్డి, పసునూరి సత్తిరెడ్డి లను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ తెలిపారు

## గ్రామాలలో మంచి నీటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):**
వేసవికాలం మొదలైనందున మండలంలోని పాలడుగు గ్రామంలో నీటి కొరత ఎర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని, సి.పి.ఎం మండల కమిటి సభ్యులు దడిపల్లి ప్రభాకర్ అన్నారు. సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం పోరుబాటలో గ్రామంలో పేరుకుపోయిన వివిధ సమస్యలపై డిప్యూటీ తహాశీల్దార్ కు ఆ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పాలడుగు గ్రామ పరిదిలోని ఎర్రగుంటలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ప్రజలకు ఇబ్బందిగా ఉన్నందున డంపింగ్ యార్డును మార్చాలని కోరారు. గ్రామంలో దాదాపు రెండు లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన స్మశాన వాటిక, ప్రజలకు నిరూ పయోగంగా ఉందని, ప్రజలకు ఉపయోగ



పడేవిధంగా నిర్మాణం చేపట్టాలని, కోరారు. చెర్వు కత్వకు కాల్వలకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రజల సౌకర్యార్థం కొత్త గ్రామ పంచాయితీ వద్ద పిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతోపాటు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, కేశమైన శ్రీరాములు,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక పూజలు**

**మోత్కూరు మార్చి 20 (వార్త వేదిక సూర్య):** శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం నాడు అగ్నిగుండాలు మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



## పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

**ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ అడేపు విజయ స్వామి**

**విద్యార్థులకు రవాణా ఖర్చులు నిమిత్తం 2000 ఆర్థిక సాయం అందజేత**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**
పదవ తరగతి విద్యార్థులంతా పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆదేపు విజయ స్వామి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల నుండి మండల కేంద్రానికి పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు రవాణా ఖర్చుల నిమిత్తం 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని




ప్రధానోపాధ్యాయులు గఫర్ కి అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ ఆదేపు విజయ స్వామిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు బీరప్ప, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**- పనులు వెంటనే చేపట్టండి**

**- సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, మార్చి 20(వార్త వేదిక సూర్య):** గంధమల్ల రిజర్వాయర్ కొరకు భూ సేకరణ మరియు నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రోజు ఆలేరులో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలేరు విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గంధమల్ల రిజర్వాయర్ వల్ల అతి తక్కువ భూసే కరణ, మరియు ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టీఎంసీ ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 100కి



పైగా గోదావరి జలాలతో చెరువులు నింపడానికి కృషిచేసిన ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈఈ లు, ఎఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ స్థానంలో యూడి ఐడి కార్డులు పొందాలి

**- విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ**

**యాదాద్రి భువనగిరి, మార్చి 20(వార్త వేదిక సూర్య):** దివ్యాంగుల సౌకర్యార్థం, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన యూడి ఐడి కార్డులు (యూనిక్ డిజబులిటీ ఐడెంటిటీ) తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ కోరారు. గురువారం భువనగిరి లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 7 కేటగిరిల్లో సదరం సర్టిఫికెట్ లు అందిస్తుండగా ఇకనుంచి 21 కేటగిరి లకు సంబంధించిన వారికి యూడి ఐడి కార్డులు అందజేస్తారని ఆయన తెలిపారు. ముఖ్యంగా సదరం బుకింగ్ చేసుకొని, క్యాంపు కు హాజరుకాని వికలాంగులు తప్పనిసరిగా యూడి ఐడి కార్డు కొరకు అప్లికేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఫిబ్రవరి 28, 2025 వరకు సదరం సర్టిఫికెట్లు పొందినవారు యూడి ఐడి కార్డు కొరకు అప్లికేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అలాగే రెన్యువల్ క్యాంపు కు హాజరు కావాల్సిన



వికలాంగులు సదరం ఐడి, ఆధార్ నెంబర్, సెల్ నెంబర్ లతో సదరం క్యాంపు కు అప్లికేషన్ చేసుకోవడానికి మీ సేవ కేంద్రాల్లో, నెట్ సెంటర్లు, వ్యక్తిగత సెల్ ఫోన్ లలో కూడా డిడబ్ల్యు ఓ లాగిన్ ద్వారా అవకాశాన్ని కల్పించారని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మచ్చ ఉపేందర్ గౌడ్, జాగిల్లపురం అయిలయ్య, కాటేపల్లి రజిత, ఇంజ పద్మ, ఎస్కే షబ్బీర్, సింగారం రమేష్, లోడి ధనంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత బీజేపీ శ్రేణులదే

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి**

**మండల కేంద్రంలోని ఎమ్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం**

**ఆలేరు నియోజకవర్గ/వార్తా వేధిక సూర్య:**
భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో ఎమ్ఎన్ఆర్ గార్డెన్లో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ అంబుజా ఆంజనేయులు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నికల ఖర్చు ప్రజల సమయం వృధా అవుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టడానికి ప్రజల పూర్తి మద్దతు కోసం కృషి చేస్తున్నారు దీనిని ప్రజలలోకి విస్తృతంగా బిజెపి కార్యకర్తలు నాయకులు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార



ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, దయ్యాల కుమారస్వామి ,బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ, బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి, మండల యువమోర్చా అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, జిల్లా నాయకులు గుర్రం చైతన్య, పొడుగు వెంకటేష్, గజ్జల మధు, వీరస్వామి ,పరకాల రాంబాబు ,నర్సింగరావు, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలి

**- ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**దేవరకొండ మార్చి 20(వార్త వేదిక సూర్య):**
అసెంబ్లీలో విద్యారంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ పత్రాలను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని బడ్జెట విద్య రంగానికి తక్కువ నిధులు కావాలనే రేవంత్ రెడ్డి సర్కారు కేటాయిస్తుందన్నారు.

23 వేల నూట ఎనిమిది కోట్లు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు రామావతు రాజేష్,గణేష్ శివ, గంగా రాజు,అనిల్, కుమార్ రవి, ప్రవీణ్, ఉపేందర్, మనోజు, విజయ్, శంకర్, ఆంజనేయులు, అనిల్, రవి, యశ్వన్, సుదర్శన్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.






## పనకబండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలభిషేకం

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర అసెంబ్లీలో బీసీ లకు 42% , ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేయడం పట్ల పనకబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, మాజీ సర్పంచ్. సూధగాని పాండు గౌడ్, సీనియర్ నాయకులు దేగయ్య, బత్తిని శేఖర్, కారుపోతుల చంద్రయ్య, యాదగిరి, జగన్ మహిళ నాయకురాలు మామిడి కనకతార, ఎం.డి.మున్ని తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలు ముగిసిపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఊపిరిపించుకున్నారు. పరీక్షల అనంతరం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఆయా కళాశాలల విద్యార్థుల సందడి కనిపించింది. సహచర




విద్యార్థులతో సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. మరికొందరరూ విద్యార్థులు పరీక్ష ప్యాడ్లను పక్కన నెట్టేసి సంతోషా లను వ్యక్తం చేస్తూ ఎగిరి గంతేశారు. అనంతరం వారి లగేజీలతో స్వస్థలాలకు ప్రయాణం అవుతూ బాయ్.. బాయ్ అంటూ మరోకసారి విద్యార్థులందరం కలవలేమని బావోద్వానికి గురయ్యారు. పరీక్ష ముగింపు సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ రద్దీగా కనిపించాయి.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

**- నిర్వహించుకున్న మామిడి జితేందర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 20(వార్త వేదిక):** వలిగొండ మండలం మొగిలిపక గ్రామానికి చెందిన మామిడి జితేందర్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జరుపుకున్నారు. టేకుల సోమవారం లో తనకు తోచిన సహాయాన్ని పండ్లు,




కూరగాయలు, బియ్యం, కిరాణా సామాగ్రి ను సంస్థకు అందజేసి మానసిక వికలాంగుల మధ్యన పుట్టినరోజు జరుపుకొన్నారు. నేటి యువతరానికి ఆదర్శం గా నిలిచారు. పబ్స్, మద్యం, డ్రగ్స్ కు, బానిసలుగా మారుతున్న నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి మైక్రోసాఫ్ట్ కంపెనీలో జాబ్ చేస్తూ సామాజిక అవగాహనతో మెసులు కోవడం ఆదర్శమని పలువురు



అన్నారు. తల్లిదండ్రులు మామిడి వెంకట రెడ్డి, కవిత, ఆశ్రమం ఇంచార్జి మీనాక్షి, లీగల్ వాలంటీర్స్ కురిమేటి యాదయ్య, బత్తుల గణేష్ మరియు వికలాంగులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

**భూదాన్ పోచంపల్లి మార్చి 20(వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , దామోదర రాజా నరసింహ , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల ఫ్లెక్సీల్లో చిత్రపటాలకు గురువారం భూదాన్ పోచంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు . బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్లును ఆమోదించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి , నాయకులు రేణిగుంట లాలయ్య , గోరంటి శ్రీనివాస్ రెడ్డి , బ రీ ష్ రెడ్డి , ఫకీరు నర్సిరెడ్డి , గునిగంటి రమేష్, రుద్ర చందు,ఎల్ల స్వామి , వెంకటేష్, పాక జంగయ్య, సంతోష్, కుక్క స్వామి, బుడ్డ యాదగిరి , కూరపాటి వెంకటేష్ , యాదయ్య,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు .






## ఊకొండి గురువయ్య ధశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ మార్చి 20(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఊకొండి యాదగిరి తండ్రి ధశదిన కర్మ కార్యక్రమంలో పాల్గోని నివాళులు అర్పించి, గురువయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో పడకంటి రాజు గౌడ్,నక్కనమోని మల్లయ్య,పిట్టల రాములు,వెంకటయ్య, వెంకటేష్,గణేష్,దేశ్య నాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలి

### పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

దేవరకొండ మార్చి 20,(వార్త వేదిక సూర్య):
పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థికి పేరుపేరునా కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆశీస్సులు అందించారు. రేపటి నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల్లో మనోధైర్యంతో పరీక్షలను రాయాలని,



కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యకు దిశానిర్దేశం చేసే పదో తరగతి పరీక్షలను ప్రతీ విద్యార్థి సైతం బాగా రాయాలని, తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు.

## కేటీఆర్‌ని కలిసిన రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 20(వార్త వేదిక సూర్య): సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్



ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గురువారం నాడు సూర్యాపేటలో కలిశారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బొడ్డు గోపాల్ గౌడ్ బాదేపల్లి పులి రాజ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్

నాంపల్లి మార్చి 20 న్యూస్(వార్త వేదిక సూర్యా): విద్యార్థులు చదువుల్లో రాణించి ఉత్తమ ఫలితాలను సాధించాలని మోడల్ స్కూల్ ఇంజార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆన్నారు.

గురువారం నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా




గాంధీ బాలికల గురుకుల పాఠశాల లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్‌లు, ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు.

ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి, పాఠశాల,గురువులకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావాలంటే కేవలం విద్యా ద్వారానే సాధ్యం అవుతుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. నాంపల్లి మండలం విద్యలో వెనకబడిన ప్రాంతమని విద్యార్థులు కష్టపడి చదివి మండలంని చదువులో అగ్రస్థాయిలో ఉంచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, మహిళా టీచర్లు, సంఘం నాయకులు ధనంజీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి : ఎస్ఎఫ్ఐ

### క్యాంపస్ ప్రజాస్వామ్యం లేకుండా రిజిస్టర్ తీసుకునివచ్చిన అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

### ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్

దేవరకొండ మార్చి 20(వార్తా వేదిక సూర్య):
కొండమల్లేపల్లి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి, ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వవిద్యాలయంలో విద్యార్థి హక్కులు కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా నిలుస్తోందినీ ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో కళాశాల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమం మొదలు తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రం




ఉస్మానియా విశ్వవిద్యాలయంనీ, ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఏడవ గ్యారంటీ అని ప్రకటించి నియంతృత్వ పోకడలు ఇక్కడ చెల్లదంటూ నాడు ప్రగతి భవన్ కంచెలు తీసిన రాష్ట్ర ప్రభుత్వం నేడు క్యాంపస్ లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదు అని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ రిజిస్టర్ నరేష్ రెడ్డి చేత జారీ చేయించారనీ విమర్శించారు. ఈ సర్క్యులర్ అప్రజాస్వామ్యం, అనైతికం, తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని (ఎస్.ఎఫ్.ఐ) కొండమల్లేపల్లి మండల కమిటీ డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు అనేకం ఉన్నాయి. మెస్ బకాయిలు, స్కాలర్ షిప్స్, హస్టల్స్ రీపేర్లు, పెండింగ్ ఫెలోషిప్స్, రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగా అభివృద్ధి కోసం నిధులు, నూతన భవనాలు ,రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో వేలాది రూపాయలు ఫీజులు పెంపు ఈ అంశాలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వీటి గురించి మాట్లాడకుండా విద్యార్థులు గొంతు నొక్కె ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వం అమలు చేయడాన్ని వెనక్కి తీసుకుని, తక్షణమే ఈ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కళాశాల కమిటీ నాయకులు శివ,సన్నీ,అరవింద్,వేణు,మహేష్,అనిల్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

నల్లగొండ టౌన్, మార్చి 20 (వార్తా వేదిక సూర్య):
విద్యా ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ, నల్లగొండ గడియారం సెంటర్లో జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలు చేస్తున్న పోరాటాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో ఈ బిల్లు పాస్ అయ్యే విధంగా కృషిచేసి బడుగు బలహీన వర్గాల్లో వెలుగు నింపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గుండు




వెంకటేశ్వర్లు బిసి సంక్షేమ సంఘం కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, యువజన సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి గద్దె నాగరాజు, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మచ్చ నాగరాజు యాదవ్,కొప్పూరి హరిబాబు, కర్నాటి మచ్చ గిరి, చిలుకూరి శ్రీనివాస్, పున్న తిరుపతయ్య, నామని ఆనంద్, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న ఉద్యమకాంక్ష

### నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం.

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మార్చి 20(వార్త వేదిక సూర్య):
సీపీఐ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికై మొట్టమొదటి సారిగా దేవరకొండ సీపీఐ పార్టీ తరుపున ఏర్పాటు చేసిన అభినందన సభకు విచ్చేసిన సందర్భంగా గురువారం రోజున దేవరకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు. ప్రజాసేవలో అత్యుత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు.

సమాజంలో బడుగు, బలహీనవర్గాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో సమాన వాటా కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టడం గర్వకారణం.

మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత క్రింద పింఛన్ల పంపిణీ వంటి పలు పథకాలను ప్రభుత్వం ఇప్పటికే సమర్థవంతంగా అమలు చేస్తోంది అని అన్నారు.

### దేవరకొండ నియోజక వర్గ రైతాంగాన్ని సాగునీరు అందించడమే నా ప్రధాన లక్ష్యం.

త్వరలో దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కురిమిద్దె శ్రీను, పల్లె నర్సింహా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం డి మైనోద్దీన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మండల కౌన్సిల్ సభ్యులు కార్యకర్తలు కమ్యూనిస్టు యోధులు తదితరులు కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తా..

### - ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

దేవరకొండ మార్చి 20(వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయిన్ పల్లి, పీ కే మల్లేపల్లి ఎం. మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు మరియు తక్కళ్ళపల్లి గ్రామం నుండి ఎం. మల్లేపల్లి వరకు 4కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేకి పలు గ్రామల నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు,



నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే



దిక్సూచిగా మారిందన్నారు.
గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,జిల్లా నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు,మాజి జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో చైర్మన్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ శాఖ విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 20(వార్త వేదిక): నల్లగొండ పట్టణంలోని పద్మా నగర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నలగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు, ఇటికాల మంగమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రణాళిక ప్రకారం మీ సిలబస్ మొత్తం మరొకసారి చదువుకొని 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అలాగే ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నటువంటి అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులం దరికీ ధన్యవాదములు తెలిపారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని అన్నారు. అలాగే ఈరోజు బిజీ బిజీగా ఉన్న షెడ్యూల్లో కూడా మా




సంస్థ స్వచ్ఛంద కార్యక్రమానికి సమయాన్ని ఇచ్చిన నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్వచ్ఛందంగా వచ్చి పాఠశాలలో పరీక్షా సామాగ్రి పంపిణీ చేసినందుకు టీంకి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కంచర్ల రఘురాంరెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, దోనాల లింగారెడ్డి, కంచర్ల పావని, పల్ రెడ్డి అనిల్ రెడ్డి, చర్లపల్లి అశోక్, ఇటికాల సైదులు, అయితరాజు ప్రసాద్, మందడి రాంరెడ్డి, యలిజాల శంకర్, యలిజాల నరసింహా, కట్టెబోయిన సంజీవ యాదవ్, తుమ్మలపల్లి మహేష్, ఆదిమల్ల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ప్రేమ వివాహాలను డివైఎఫ్ఐ స్వాగతిస్తుంది

- గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

అడ్డగూడూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య): ప్రేమ వివాహాలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ స్వాగతిస్తుందని జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ప్రేమ వివాహం చేసుకున్న అడ్డగూడూరు సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ నిఖిత దంపతులను సన్మానించి అనంతరం వారు మాట్లాడుతూ అనేకమంది కుల దురహంకార, మతం ఆర్థికపరమైన అంశాల పట్ల ప్రేమ వివాహాలు చేసుకోక భయపడి నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని వారు అన్నారు. పెద్దలను కుటుంబ సభ్యులను ఒప్పించే ప్రయత్నం చేస్తూనే వివాహాలు చేసుకోవాలని వారు అన్నారు. ప్రేమ వివాహాలు చేసుకునేవారికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఎప్పుడు ముందుంటుందని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపి ఆశయాలను సాధించాలి : కృష్ణారెడ్డి, పాషా

చౌటుప్పల్, మార్చి 20 (వార్త వేదిక సూర్య): తిరందాసు గోపి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా లు తెలిపారు. చౌటుప్పల్ మండలం పరిధిలోని జై కేసారం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి తిరందాసు గోపి 8వ వర్ధంతిని గురువారం సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి



స్తూపానికి, చౌటుప్పల్ పార్టీ కార్యాలయంలో గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల వలే పని చేయాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక రంగాల కార్మికులను దండు కట్టి వారి సమస్యల పరిష్కారం కోసం పాలకుల మెడలు వంచి విజయం సాధించిన తిరందాసు గోపి లాంటి నాయకులు ఈ తరం యువతరానికి ఆదర్శమని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు నిరాశను మిగిలించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరు క్రిష్టయ్య, మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్, గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాసు వెంకటేష్ , పల్లె మధు కృష్ణ దొడ్డి లింగస్వామి, మాదగొని మారయ్య, బోదాస్ నరేష్, పల్లె శివకుమార్, రాగిరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, భావనలపల్లి స్వామి, బాతరాజు దశరథ, తూర్పునూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యంకు సన్మానం

చౌటుప్పల్, మార్చి 20 (వార్త వేదిక సూర్య): ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను చౌటుప్పల్ లోని సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాటా ్లడుతూ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి, గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా మిత్ర ధర్మాన్ని పాటించి ఎమ్మెల్సీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ



చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, ఎస్ ఏ రెహమాన్, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, రొండి నరసింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బోయిని యాదయ్య, రోషణగారి అంజయ్య, కుంటి పాపయ్య, దాసరి కృష్ణ, కౌసల్య పాల్గొన్నారు.

## తీరందాస్ గోపి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

తుర్కపల్లి, మార్చి 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో గురువారం తీరందాస్ గోపి ఎనిమిదవ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడిన బహుముఖ ప్రజ్ఞాశీలని కొనియాడారు ప్రమాదవశాత్తు



ఆయన చనిపోయి ఏడు సంవత్సరాలు పూర్తయి ఎనిమిదో సంవత్సరంలో అడుగుపెడుతున్న సమయంలో ప్రజా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడటమే ఆయనకు ఇచ్చేటువంటి ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం గడ్డమీది నరసింహ రాములు పుట్ట కృష్ణ కోట దాసు తదితరులు పాల్గొన్నారు






# సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

మార్చి22 ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా...

- నీరు సహజ వనరు చాల విలువైనది చుక్క నీటిని కూడా మనం సృష్టించలేము.
- నీటిని వృధా చేస్తే చివరకు మిగిలేది కన్నీరు మాత్రమే
- నేల రాలే ప్రతి నీటి బొట్టు రేపటి కోసం దాచి పెట్టు

భూమిపై ఉన్న నీటిలో 97% తాగడానికి పనికిరాని సముద్రం నీరు ఉంటే మిగతా రెండు శాతం మంచు పర్వతాల్లో గడ్డ కట్టుకుని ఉంది ఇక మిగిలిన ఒక శాతం నీటిని మాత్రమే ప్రజలు వాడుకోవడానికి అణువుగా భూగర్భంలో దాగి ఉంది ఈ ఒక్క శాతం భూగర్భ జలాల్లో ప్రపంచవ్యాప్తంగా సగం త్రాగునీటి అవసరాలకు పోతే 40 శాతం నీళ్లు వ్యవసాయ రంగానికి పరిశ్రమలకు పోగా ఇక భూగర్భంలో నీరు ఉండడం లేదు ప్రపంచంలో ప్రస్తుతం 165 దేశాలు తీవ్ర మైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి దాదాపు అన్ని దేశాల్లో భూగర్భ జలాలు ఇంకిపోయే దశలో ఉన్నాయి గుక్కెడు మంచినీళ్ల కోసం జంతువులతో పాటుగా మనుషులు కూడా మైళ్ళకొద్దీ ప్రయాణం చేస్తుండటం మనం చూస్తున్నాం భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నప్పుడు భూమి క్షీణత నిరోధిస్తుంది వాతావరణ మార్పు అనుసరణ ప్రక్రియలో భూగర్భ జలం ఒక ముఖ్యమైన భాగం. అడవులు అంతరించి పోతుండటం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

### హైదరాబాద్ మహానగరంలో నీటికష్టాలు మొదలయ్యాయి. దీనిలో లీకేజీలు, వృధా పాత్రేంటి?

ప్రభుత్వం జలమండలి (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్) హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి ద్వారా వందల కిలోమీటర్ల నుండి నీటిని నగరానికి చేర్చి ఆ క్రమంలోనే వివిధ దశలలో నీటిని శుభ్రం చేసి స్వచ్ఛమైన త్రాగు నీటిని నగరవాసులకు అందించేందుకు జలమండలి అధికారులు సిబ్బంది 24/7 కృషి చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ ఎంతో వ్యయ ప్రయాసలతో కోరుకున్నది. అయినప్పటికీ ప్రజలకు మౌలిక వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే కావున హైదరాబాద్ నగరవాసులకు త్రాగు నీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటిని అందించడం జరుగుతుంది. ఈ ప్రయత్నంలో భాగంగా ఎక్కడైనా లీకేజీ లు ఉన్నట్ల యితే జలమండలి సిబ్బంది వెంటనే సరి చేయడం జరుగుతుంది. అదేవిధంగా వ్యక్తిగతంగా భవన సముదాయాలు కర్మాగారాలు ఇండ్లలో కూడా ఏమైనా లీకేజీ లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యక్తులు బాధ్యతగా అట్టి లీకేజీ లను సవరించు కోవాలి.

### విలువైన మంచినీటిని గార్డెనింగ్, కార్లు, రోడ్లు కడగడానికి వాడడాన్ని అసలెలా చూడాలి?

విలువైన మంచినీటిని గార్డెనింగ్ కోసం కార్లు అడగడం కోసం రోడ్లు కడగటం కోసం వినియోగించడం చాలా బాధాకరం నీటి వినియోగంపై అలాంటి వారి నిర్లక్ష్యపు ధోరణిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

### నీటి కష్టాలపై బెంగుళూరు, చెన్నై దుస్థితి కళ్లకు కడుతున్నా ఎవరు ఎందుకు పట్టించుకోవడం లేదు?

అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ కొన్నిసార్లు తాగునీటికి వివిధ కారణాల వల్ల ఎద్దడి ఏర్పడి అనేక రకాల ఇబ్బందులు పడ్డ సందర్భాలు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నాయి ఉదాహరణకు కేఫ్ టౌన్, లాతూర్, బెంగళూరు వంటి నగరాలలో నీటి కష్టాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షిస్తూనే ఉన్నాం. అలాంటి పరిస్థితులకు మన నగరం ఏమి అతీతం కాదు అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ఎంతో ముందు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని అందరం గుర్తించాలి.

### హైదరాబాద్‌లోనూ బెంగళూరు తరహా జరిమానాలు తెచ్చిన ఆగని వృథా నియంత్రణ ఎలా?

బెంగళూరు తరహాలోనే మన హైదరాబాదులో కూడా తప్పనిసరి పరిస్థితులలో జరిమానాలు విధించాల్సి వస్తుంది ఎందుకంటే ఎంతో విలువైన నీటిని తక్కువ ధరకే ప్రజలకు అందించడం జరుగుతుంది. తద్వారా కొనుగోలు శక్తి కలిగిన కొందరు నీటిని వృధా చేయడం జరుగుతుంది అలాంటి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది తద్వారా కూడా మార్పు కనిపించని యెడల జరిమానాయే విధించాల్సి ఉంటుంది. స్వీయ నియంత్రణతో ప్రతి ఒక్కరూ జల సంరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది

### నగరపౌరుల్లో ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకుంటే ఎన్ని విధాలుగా నీటి వృథాను అరికట్టవచ్చు?

నీరు వృధా పోతున్న ప్రదేశాలను పద్ధతులను గమనించి తప్పకుండా నీటి వృధాను అరికట్టవచ్చు ఉదాహరణకు పైప్ తో ఫ్లోర్ కడగడం వాహనాలను కడగడం అదేవిధంగా రూఫ్ టాప్ పై నిర్మించబడిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిండి చాలా సేపటి వరకు గమనించకుండా ఉండటం వల్ల చాలా నీరు వృధాగా పోతోంది అలాంటి నీటి వృధా అని అరికట్టేందుకు ఆటోమేటిక్ అలారం సిస్టంను అమర్చుకున్నట్లైతే ట్యాంక్ నిండగానే అలారం మోగుతుంది వెంటనే ఆఫ్ చేసుకోవచ్చు ఇంకా మెరుగైన పద్ధతులు కూడా వచ్చాయి ట్యాంక్ నిండగానే ఆటోమేటిగ్గా మోటార్ ఆఫ్ అవుతుంది అలాంటి వాటిని అమర్చుకోవాలి ఫ్లోర్ ని పైపుతో కాకుండా మాప్ సహాయంతో కడిగే విధంగా చూసుకోవాలి వాహనాలను బకెట్ మగ్గు ద్వారా శుభ్రం చేసుకోవాలి. మొక్కలకు నీరు మగ్గుతో లేదా రోజ్ క్యాన్ తో పోయాలి. ఇంటిలో వాడే ఎక్కువ ఫ్లో అయ్యే నల్లాలు కాకుండా ఫోమ్/సురగ టైప్ లో నీటిని విడుదల చేసే ట్యాప్ లను బిగించుకోవాలి ఇంట్లో నీ కుళాయిల వద్ద ఎక్కడ లీకేజీలు లేకుండా చూసుకోవాలి. అవసరానికి మించి నీటిని వినియోగించరాదు.

### కళ్లముందే ఇలాంటి లీకేజీలు, వృథా చూస్తుంటాం. అలాంటప్పుడు ఎవరికి ఫిర్యాదుచేయాలి? వాల్టాచట్టం లాంటివి ఏం చెబుతున్నాయి?

అవసరానికి మించి నీటిని వృధా చేస్తున్నట్లయితే అలాంటి వారిపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు అందుకు సంబంధించి జలమండలి కస్టమర్ కేర్ ను సంప్రదించవచ్చు 155313, లేదా 9989985102 నంబర్లలో తెలియజేయవచ్చు. వాల్టా చట్టం 2002 ప్రకారం భూగర్భ జలాల కోసం బోర్ వెల్స్ వేసేటప్పుడు సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నీరు లభ్యత గురించి అనుమతిస్తే నే బోర్ వేసుకోవాలి ఒకవేళ నీరు రాకపోతే శాస్త్రీయ పద్ధంగా బోర్ వెల్ గుంతలని పూడ్చి వేయాలి. ఒక చెట్టును నరకాల్సి వస్తే పది మొక్కలు నాటి వాటిని బ్రతికించాలి ఆ తర్వాత చెట్టును తొలగించే ప్రయత్నం చేయాలి వృక్షాలను సహితం ఒక చోటు నుండి తొలగించి మరొక చోట పెంచే వేసులు బాటు కూడా ఉంది ఆవిధంగా కూడా ప్రయత్నం చేయాలి.



డాక్టర్ టి.సురేందర్
సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు
9848330225

### తెలంగాణలోని 33 జిల్లాల్లో 31చోట్ల భూగర్భజలాలు క్షీణించాయి. ఈ పరిస్థితి మార్చడమెలా?

రాష్ట్రవ్యాప్తంగా వేసవిలో నీటికి కొంత ఇబ్బంది కలగటం వాస్తవం ఈ పరిస్థితి రైతులకు ఎంతో కష్టాన్ని మిగులుస్తుంది కావున ముఖ్యంగా రైతులు వారు వేసిన పంటలకు ఆశించిన మేర నీరు అందక ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది కావున రైతులు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇచ్చి తాను నష్టపోకుండా చూసుకోవాల్సి ఉంటుంది అదే సందర్భంలో రైతులకు కావలసిన విధంగా సలహాలు, సూచనలు, సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుంది.

### నీటి సంరక్షణ, సరైన వినియోగం మన బాధ్యత అన్న స్పృహ పెంచేందుకు ఏం చేయాలి?

అన్నింటినీ సమకూర్చుకోగల మనం ఒక్క చుక్క నీటిని కూడా సృష్టించలేము ఇది అందరం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం అదేవిధంగా సమస్త ప్రాణికోటికి జీవాధారం నీరు అలాంటి నీటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది నగరాలు కాంక్రీట్ వనాలు గా మారిపోవడంతో కురిసిన వర్షం రోడ్ల పాలవుతుంది ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా విలువైన ఈ నీటిని భద్రపరచ వలసిన అవసరం ఎంతైనా ఉంది. బోరు బావి పద్ధతిలో ఇంకుడు గుంత నిర్మాణం వల్ల కలిగే లాభాలు లోతైన బీటలు వారిన బోరుబావిలోకి నీటిని ఇంకెలా చేస్తుంది. ఆరు క్యూబిక్ మీటర్లు ఇంకుడు గుంతలో ఇంకే నీటి కంటే ఐదు నుంచి పది రెట్లు ఎక్కువ నీరు భూమిలోకి ఇంకుతుంది సాధారణ ఇంకుడు గుంత వల్ల కలిగే లాభాలు ఇంటిలో ఉన్న బోరు లోని మరియు చుట్టుపక్కల ఉన్న బోర్లలోని నీటి భూగర్భ జలాన్ని పెంచుతుంది వర్షం ద్వారా రోడ్లపై పారే వరద నీటిని తగ్గిస్తుంది ఎండిపోయిన బోరుబావులు మళ్లీ పని చేస్తాయి. కావున ఇంకుడు గుంతలు నిర్మిద్దాం. ఒక సాధారణ వర్షపాతం రోజున 100 చదరపు మీటర్ల పైకప్పు ఉన్న ఆవరణలో కురిసిన వర్షపు నీరు రోజుకు దాదాపు 2000 లీటర్లు ఉంటుంది ఆ మొత్తం నీటిని భూమిలోకి ఇంకే విధంగా చేయడానికి కేవలం 6 క్యూబిక్ మీటర్ల ఇంకుడు గుంత సరిపోతుంది కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి విస్తీర్ణాన్ని బట్టి ఇంకుడు గుంతలను నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెరిగేందుకు కృషి చేయాలి వీలైనంతవరకు నీటి వృధా అని అరికట్టాలి ఇంకుడు గుంతల నిర్మాణ పద్ధతుల గురించి నిర్వహణ పద్ధతుల గురించి తమ సంస్థ ప్రతినిధులను 9848 330225 నెంబర్ లో లేదా ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ గారిని ఫోన్ నెంబర్ 9989985102 నెంబర్లలో సంప్రదించవచ్చు. జల సంరక్షణపై లోతైన అధ్యయనం కోసం జలమండలి నిర్మించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ను సందర్శించి సంపూర్ణమైన విషయాలను తెలుసుకోవచ్చు అని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సురేందర్ తిరువాయిపేట గారు తెలియజేయడం జరిగింది. తమ సంస్థ ఆధ్వర్యంలో జలసంరక్షణపై పాఠశాలల్లో విద్యార్థులకు, కాలనీ సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జల వారసత్వ కమిటీలు, (వాక్ ప్రోగ్రాం)వాటర్ లీడర్షిప్ కంజర్వేషన్ నీటి సంరక్షణ కోసం నడిచే నాయకత్వం తో అనేక కార్యక్రమాలను సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులను జల విజ్ఞానం కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ను సందర్శించాలి అనుకునే వారు తమను సంప్రదిస్తే గైడ్ చేస్తామని తెలిపారు. విద్యార్థులలో నీటి సంరక్షణ చర్యలు పట్ల అవగాహన కోసం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, కవితల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# వార్డులలో డ్రైనేజీని నిర్మించాలి:సిపిఎం

తుర్కపల్లి, మార్చి 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండల కేంద్రంలోని తుర్కపల్లి గ్రామంలో గురువారం సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఏడవ వార్డులోని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ సిసి రోడ్లు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా చోట్ల సీసీ రోడ్లు వేసి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా పాలకులు ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏడవ వార్డులోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు వేసి 20 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం అనేది ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు సీసీ రోడ్ల వెంబడి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని ఇరుగుపొరుగు ఇండ్ల వాళ్లు ప్రతినిత్యం గొడవ పడుతూ ఉండడం జరుగుతుంది అని అంతేకాకుండా క్రిమి కీటకాలు దోమలు విపరీతంగా వచ్చి ఇండ్లలో చేరుతున్నాయని చిన్నపిల్లలు ఆ నీటితోనే ఆడుకుంటున్నారని వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన తుర్కపల్లి మండల కేంద్రంలోని అన్ని వీధులకు మోరీలు ఏర్పాటు చేసి అన్ని మోరీలను ఒక పెద్ద డ్రైనేజీకి కలిపి ఊరి చివరన ఒక పెద్ద గుంట ఏర్పాటు చేసి అన్ని మోరీల వాటర్ ని ఆ గుంతలోకి పంపించే ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తూటి వెంకటేశం బిచ్చల సంతోష్ కోట లక్ష్మయ్య బర్ల కృష్ణ కోట ప్రభాకర్ కాలనీవాసులు ఒగ్గు వెంకటేష్ కోట కనకరాజు మంజుల పోచమ్మ బాలమని మధు అంజమ్మ జేసీల తదితరులు పాల్గొన్నారు



# ప్రజా,కార్మిక పోరాటాల సారధి కామ్రేడ్ తిరందాసు గోపి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉన్నది

8వ వర్ధంతి సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

యాదాద్రి భువనగిరి, మార్చి 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక నేతగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా అనేక సేవలు ప్రజా ఉద్యమాలు చేశారని, కార్మిక ప్రజా పోరాటాల సారధి తీరం దాసు గోపి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో గోపి ఎనిమిదవ వర్ధంతి సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్మిక సంఘం నాయకునిగా, అనేక సేవలు చేశారని, నిరంతరం ప్రజా ఉద్యమాల పట్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాల అధ్యయనం కోసం గోపి కృషి చేసేవాడని వారు కొనియాడారు. చిన్నతనం నుండి చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో అనేక ప్రజా పోరాటాలు కూలి పోరాటాలు కార్మిక పోరాటాలు నడిపిన చరిత్ర ఉన్నదని వారు గుర్తు చేశారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ పట్ల ప్రజల పట్ల క్రమశిక్షణగా వ్యవహరించే శైలి గోపి ఉంటుందని




వారు అన్నారు. ఈ నేపథ్యంలో గోపి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలపై సంఘటిత పోరాటాలు నడపాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసే బడ్జెట్ కాదని వారు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో మళ్లీ ఒకసారి సమాలోంచి సవరించాలని వారు అన్నారు. వీరితోపాటు పార్టీ జిల్లా కారమాట్లాడుతూ ఎండి జహంగీర్ మాట్లాడుతూ తీరం దాసు గోపి గారి మరణం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పోరాటాలకు కార్మిక పోరాటాలకు తీరని లోటని ప్రజా ఉద్యమాలతోనే గోపి ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని వారు అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి సీనియర్ నాయకులు సంగు నరేందర్ , గద్దె నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, ఎండి పాష, గుండు వెంకటనర్సు, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ , ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, రాగీరు కిష్టయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ , పైళ్ళ గణపతిరెడ్డి, మండల కార్యదర్శులు గాడి శ్రీనివాస్, బబ్బూరి పోషెట్టి, దూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, పొతరబోయిన సత్యనారాయణ, బుర్రూ అనిల్ ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ, లావుడియ రాజు, వడ్డేబోయిన వెంకటేష్ , మంచాల మధు, కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు



## 'జాక్-కొంచెం క్రాక్'లో నవ్విస్తూనే బాధ్యతతో ఉండే పాత్రలో కనిపిస్తాను - సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది.

ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "మూవీకి 'జాక్ - కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్‌తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్‌లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అలాంటి వాడిని చూస్తే మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను.

నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్‌గారు ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను. ఏప్రిల్ 10న మూవీ రిలీజ్ అవుతుంది" అన్నారు.

## చట్టప్రకారమే స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే ప్రకటనలు చేశా

### - విజయ్ దేవరకొండ

బెట్టింగ్ యాప్స్ కు హీరో విజయ్ దేవరకొండ ప్రచారం చేశాడనే రూమర్స్ ప్రసారమవుతున్న నేపథ్యంలో ఆయన టీమ్ ఈ అసత్య వార్తలపై క్లారిటీ ఇచ్చింది. స్కిల్ బేస్డ్ గేమ్స్ కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించాడని, ఆ కంపెనీలు చట్టప్రకారమే నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా విజయ్ పీఆర్ టీమ్ తెలియజేసింది. ఆన్ లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారకర్తగా పరిమితమయ్యారు. విజయ్ దేవరకొండ ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్ గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రాడక్ట్ కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్ కు ప్రచారకర్తగా ఉంటారు. విజయ్ దేవరకొండ అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలియజేసింది. ఏ 23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గతేడాది ముగిసింది.





## మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌కు విజయ్ దేవరకొండ

ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరిగే మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ యొక్క వార్షిక ఏకత్వ దినోత్సవ వేడుక 2025 ఈ ఏడాది విజయ్ దేవరకొండ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని మరింత ప్రత్యేకంగా జరిగింది. సురారంలోని మల్లారెడ్డి క్రికెట్ గ్రౌండ్ లో ఈ వేడుక మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సిహెచ్ మల్లారెడ్డి, మల్లారెడ్డి గారు యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛైర్మన్, డా. భద్రారెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ ఛైర్మన్, డా. సిహెచ్ ప్రీతి రెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్, స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నితిన్ , స్టార్ హీరో తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఎప్పటికప్పుడు చెబుతుంటారు పాలు, పూలు అమ్మి ఈ స్థాయికి వచ్చానని, దేశం గర్వించదగిన మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, కానీ అందులో అంతకన్నా ఆయనకు విద్యార్థుల ప్రేమ ఎంతో విశేషమైనదని అన్నారు. "మనకు నచ్చిన పనిని చేస్తే మనం నిజంగా సంతోషంగా ఉంటాము. అందుకే సినిమాల షూటింగ్ సమయంలో సంతోషంగా ఉంటాను, సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇంకా ఆనందంగా ఉంటాను" అని విజయ్ దేవరకొండ అన్నారు.

## రాజమండ్రిలో రామ్ పోతినేని

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని చ%=ఖ్రాూ%22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది %=ఖ్రాూ%22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది.

రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.







## బ్రహ్మానందంపై నిర్మాత ఎస్ కేఎన్ స్పీచ్‌కు ప్రశంసలు

అత్యధిక చిత్రాల్లో నటించి గిన్నీస్ బుక్ లో స్థానం సంపాదించుకున్న హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చిరకాలం మనల్ని నవ్విస్తూనే ఉండాలని అన్నారు ప్రముఖ నిర్మాత ఎస్ కేఎన్. మహా కుంభమేళాలో 150 ఏళ్ల వయసున్న సాధువులను చూశామని, బ్రహ్మానందం కూడా అలా తరతరాలు నవ్వులు పంచాలని ఎస్ కేఎన్ కోరారు. సప్తగిరి లీడ్ రోల్ చేసిన పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈవెంట్ లో అతిథిగా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం గురించి నిర్మాత ఎస్ కేఎన్ ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక దిగ్గజ హాస్య నటుడిని గౌరవిస్తూ ఎస్ కేఎన్ మాట్లాడిన మాటలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయి. ఎస్ కేఎన్ స్పీచ్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలకు బ్యాక్ బోన్ గా నిలిచారని చెప్పారు ఎస్ కేఎన్. బ్రహ్మానందం వీడియో చూడనిదే మాకు రోజు గడవదని, ఆయన తన కామెడీతో మనకు స్ట్రెస్ బస్టర్ అయ్యారని ఎస్ కేఎన్ అన్నారు.

## 'పెళ్లి కాని ప్రసాద్' సినిమాతో 100% ఆడియన్స్‌ని నవ్విస్తాం: హీరో సప్తగిరి

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా



ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. బ్రహ్మానందం గారి మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుగారికి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈ సినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్ గారికి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డి గారికి థాంక్యూ. ఎస్వీసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్ తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. పెయిడ్ ప్రీమియర్స్ 100% ఫుల్ అవుతున్నాయి. దయచేసి సినిమా చూడండి. బ్లెస్ చేయండి. మీ ఆశీర్వాదం కోసం ఎదురు చూస్తున్నాను'అన్నారు.

## 'మార్కో' దర్శకుడు హనీఫ్ అదేనితో దిల్ రాజు ప్రొడక్షన్స్

టాలీవుడ్‌లో నిర్మాతగా దిల్ రాజుకి ఉన్న బ్రాండ్ అందరికీ తెలిసిందే. దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి ఓ సినిమా వస్తుందంటే క్వాలిటీ విషయంలో, కంటెంట్ విషయంలో అందరిలోనూ భారీ స్థాయిలో అంచనాలుంటాయి. అలాంటి దిల్ రాజు బ్యానర్ నుంచి ఓ క్రేజీ పాన్ ఇండియన్ చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'మార్కో'తో దర్శకుడు హనీఫ్ అదేని పేరు బాగానే ట్రెండ్ అయింది. అలాంటి ఓ క్రేజీ డైరెక్టర్‌తో దిల్ రాజు ప్రొడక్షన్స్ ఓ సినిమాను చేయబోతోంది. శిరీష్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ఇంకా ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఖరారు కాలేదు. ఈ మూవీని హ బడ్జెట్‌తో పాన్ ఇండియా మల్టీస్టారర్‌గా తెరకెక్కిస్తున్నారు. మార్కోతో హనీఫ్ తనలోని మాస్, వయలెన్స్, యాక్షన్ యాంగిల్‌ను చూపించారు. ఇక ఇప్పుడు ఈయన తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇక ఈ ప్రకటనతో తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**